కామెడీ కథ

# లెక్క తప్పింది

''అమ్మా... అక్క ఏడుస్తోంది..'' అంటూ సుందరి పెట్టిన కేకకి వంటగదిలో వున్న కామాక్షి హడావుడిగా హాల్లోకి వచ్చింది.

ఫోను పక్కనున్న సోఫాలో తలవంచుకుని కూర్చున్న నందిని కళ్ళు తుడుచుకుంటోంది. ''ఏమిటి సంగతి?'' అన్నట్లుగా చిన్నకూతురి వైపు చూసిందావిడ.

''మరేం..మరేం..నేను నా ఫ్రెండుకి ఫోను చేద్దామని బెడ్‌రూమ్‌లోని ఫోను తీశా. అక్కేమో ఇక్కడ నుండి బావతో మాట్లాడుతోంది. ఇక ఫోను పెట్టేద్దామని అనుకున్నా కానీ బావ గట్టిగా మాట్లాడుతోంటే విన్నా, బావ ఏమంటున్నాడంటే... 'నేను ట్రైనింగుకి వెళ్ళిన నెలా పదిహేను రోజులూ అక్కడే ఉన్నావ్! నేను వచ్చేటప్పటికి నువ్వు వచ్చేస్తావనుకుంటే, చిన్నాన్నగారమ్మాయి ఎంగేజ్‌మెంట్ ఉందని ఇంకో పదిహేనురోజులు ప్రయాణం వాయిదా వేశావ్! ఇప్పుడేమో ఇంక పదిరోజుల్లో మీ అమ్మమ్మ ఊరందరినీ పిలిచి భోజనాలు పెట్టి పెద్దఎత్తున లక్షఒత్తుల నోము చేస్తోంది. కాబట్టి తప్పనిసరిగా ఉండాలంటావ్! మనల్ని ఇబ్బంది పెట్టటానికి కాకపోతే ఈ వయసులో ఆవిడకీ భారీ పరిశ్రమలు ఎందుకు చెప్పు. ఏదో క్లుప్తంగా కృష్ణా రామా అంటూ జపం చేసుకోవాలి గానీ! సరేలే. అందంతా నాకెందుకుగానీ... ఆమధ్య మీ అత్తయ్యగారి అమ్మాయికీ, బాబాయ్ గారి అబ్బాయికీ సంబంధాలు చూస్తున్నారని చెప్పావ్‌గా, వాళ్ళకీ సంబంధాలు ఎంతలో కుదురుతాయి. వాళ్ళ పెళ్ళిళ్ళు కూడా జరిపించేశాక తీరుబడిగా రా!'' అని ఫోను ఠక్కున పెట్టేశాడు.'' కంఠతా పట్టిన పాఠం అప్పచెప్పినట్లుగా చెప్పింది సుందరి.

పుట్టింట్లో, చెప్పినదానికంటే నాలుగురోజులు ఎక్కువుంటే మాత్రం అంత కోపం రావాలా కామాక్షికి చిరాకొచ్చింది.

నందిని వేపు చూస్తూ ''అంటే అన్నానంటారు గానీ. నందూ..మీ అత్తారికి పుణ్యం, పాపం..పండుగ..పబ్బం..ఏమీ ఉండవ్, ఒండుకు తినటం తప్ప! ఇలాంటి పూజలు చేస్తేనేము, చూసినా పుణ్యమే, చూసిరా అని చెప్పాల్సింది పోయి, వాళ్ళ పెళ్ళి, వీళ్ళ పెళ్ళీ కూడా చేసేది అని అంత వేళాకోళంగా మాట్లాడతాడా! అల్లుడి పద్ధతి నాకేం నచ్చలేదు'' అంది కామాక్షి.

సుందరి తల్లి పక్కకు వచ్చి కూర్చుని హుషారుగా చెప్పింది.

''అమ్మా..నీకు తెలియదుగానీ బావ అక్కని భలే వేళాకోళం చేస్తుంటాడు. అక్కకి 'కుచ్ కుచ్ కూనమ్మ' అని నిక్‌నేమ్ పెట్టాడు తెలుసా? క్రిందటి సంవత్సరం కలకత్తాలో వున్నప్పుడు ఎదురు ఫ్లాట్‌లో వుండే కేరళ అమ్మాయి ఏదో అడగటానికి అక్కావాళ్ళింటికి వచ్చిందట. ఆ అమ్మాయికి హిందీ బాగారాదట. ''ఆప్ కో హిందీ మాలూమ్ హోతీహై'' అని పట్టి పట్టి మాట్లాడుతూ అడిగితే, అక్కేమో 'కుచ్ కుచ్ హోతాహై' అని సమాధానం చెప్పిందట! ఇంట్లో వున్న బావకి ఒకటే నవ్వు! ఇంకోసారి బావ ఎవరో హిందీ వాళ్ళింటికి తీసుకెళ్ళినపుడు ఆవిడ ''వంట వచ్చునా?'' అని అక్కని హిందీలో అడిగితే 'కుచ్ కుచ్' అందట! ఇక అప్పటినుండీ బావ అక్కకి 'కుచ్ కుచ్ కూనమ్మ' పేరుని స్థిరపరిచేశాడు!''

కామాక్షికీ నవ్వు రాబోయింది కానీ పెదవుల మధ్య నొక్కి పట్టేసింది. ''అవును మరి. నోరు లేని వాళ్ళను నూరురకాలుగా ఆటపట్టిస్తారు. ఆ సంగతి మీ అక్కకి అర్థం అయితేగా'' సుందరితో అంటూ నందిని వేపు చూసింది. ఇంకా కళ్ళు తుడుచుకుంటూంటే ఆవిడకి కోపం వచ్చేసింది. ''ఈ మాత్రం దానికి ఏడవటం ఎందుకే నందూ? ఏం నాలుగు మాటలు నువ్వూ అడగలేవా? వాళ్ళకయితే ఎక్కువమంది లేరుగానీ, చుట్టాలు పక్కాలు పదిమంది వున్నవాళ్ళం మనం! ఎవరింట్లో ఏ శుభ కార్యం జరిగినా వెళ్ళాల్సిందే కదా! పదిరోజులు సెలవుపెట్టి అల్లుడు కూడా రావొచ్చుగా!''

సుందరి లేచి నందినికి ఎదురుగా నిలబడి ఆవేశంగా అంది. ''అవునక్కా.. బావతో నువ్వు గట్టిగా మాట్లాడాలి! పుట్టింట్లో నీకిష్టమైనన్ని రోజులుండే హక్కు నీకుందనీ, ఆడవాళ్ళూ, మగవాళ్ళూ సమానమేననీ బావకి అర్థం అయ్యేట్లుగా చెప్పు!''

పిడికిలి బిగించి హితబోధ చేస్తున్న సుందరి, మతాబులా వెలిగిపోతున్న మొహంతో ఆనందంగా ఎగురుకుంటూ వచ్చిన హరిని చూసి మాటలు ఆపేసింది.

''అమ్మా..నాకూ ఉద్యోగం వచ్చేసిందే!'' అంటూ హరి తల్లిని రెండు చేతులతో చుట్టేసాడు.

''నారాయణగారు నిన్ను ఇంటర్వ్యూ చేస్తానని వాళ్ళింటికి పంపించమని నాన్నగారికి చెప్పారట కదా! వెళ్ళావా అయితే? ఆ నత్తిమాట లేమిటి?''

కామాక్షి మాటలకు బదులు చెప్పకుండా సోఫాలో కూర్చుని తనలోతనే నవ్వుకోవటం మొదలుపెట్టాడు.

''అబ్బ! విషయం ఏమిటో చెప్పకుండా ఏమిటా నవ్వు? లలితాదేవి కూడా కనిపించరా?'' కామాక్షి కసిరింది.

''ఇలాంటి ఇంటర్వ్యూ నభూతో-నభవిష్యతి! నన్ను ఇంటర్వ్యూ చేసిందెవరో తెలుసా?'' అంటూ మళ్ళీ మళ్ళీ పకపక నవ్వాడు.

''ఏమిటన్నయ్యా. అంతగా నవ్వుతున్నావ్! సంగతి ఏమిటి?'' సుందరి ఆత్రుతగా అడిగింది.

''కంగారు పడకండి. వివరంగా చెబుతానుగా'' అంటూ తనదైన స్టైల్లో హావభావాలతో మొదలు పెట్టాడు.

నేను నారాయణగారింటికి వెళ్ళేసరికి తలుపులు వేసి ఉన్నాయి. లోపలి నుండి నారాయణగారి, లలితాదేవిగారి మాటలు గట్టిగా వినిపిస్తున్నాయ్. అయనేమో ''లలితా..నాకు ముద్దు పెట్టవా?'' అనడుగుతున్నారు. ఆవిడేమో ''అబ్బా..ఆశ! ఉట్టినే పెట్టను, పుట్టినరోజుకి నెక్లెస్ కొంటానంటేనే!'' అంటున్నారు. నాకు మతిపోయింది. ఆ సమయంలో వెళ్ళొచ్చో..వెళ్ళకూడదో అర్థం కాలేదు. అయినా నన్ను ఆ టైములోనే ఇంటికే ఇంటర్వ్యూకి రమ్మన్నారు కదాని ఇక బెల్ మోగించా.

పనమ్మాయి తలుపు తీసింది. లోపలి సీన్ చూసేసరికి నాకు నవ్వాగలేదు. నేలమీద మీద కూర్చున్న లలితాదేవిగారి ఒళ్ళో బొద్దుగా, ముద్దుగా కోవాముద్దలా వున్న ఆరునెలల పాప ఉంది. పెద్ద కంపెనీకి ఎమ్.డి అయిన నారాయణగారు చిన్నపిల్లాడిలా పాపకెదురుగా నేలమీద బోర్లా పడుకుని మనవరాలితో మాట్లాడుతోంటే, లలితాదేవిగారు పాపతరపున సమాధానాలు చెబుతున్నారన్నమాట! లలితాదేవిగారి పేరే ఆ పాపకి పెట్టారు. అదీ సంగతి!

నన్నూ అక్కడే కూర్చోమని చెప్పి ''ఈ బుల్లి లలిత నిన్ను ఇంటర్వ్యూ చేస్తుంది'' అని నారాయణగారు అంటే ఆశ్చర్యంగా చూశాను. ''ఏంటోయ్..అంత ఆశ్చర్యపోతున్నావ్! మా లలిత పేపరు కూడా చదువుతుంది తెలుసా?'' అంటూ పేపరును పాప చేతికిచ్చారు. రెండు చేతు




తో పేపరు పట్టుకుని పాప ఆ..ఆ అంటూ కేకలు వేసేసరికి ఆయన ము...పోతూ "చూశావా" అన్నారు.

"పాప పెద్దయ్యాక గొప్ప గాయని అ...తుందని పిస్తోందండీ. స్వీట్ వాయిస్!" అన్నా... ఆయన అయిపయిపోయి "నువ్వు చాలా తెలి...న వాడి వోయ్, భలే కనిపెట్టేశావ్" అన్నారు. ...ప మళ్ళీ కేకలు పెట్టింది. "ఇంటర్వ్యూ మొద...ు పెట్టే సింది. నీ వివరాలేమిటో చెప్పేసెయ్" ...న్నారు. మేము చెప్పాను. పాప కాళ్ళూ చేతులూ ఆడిస్తూ నవ్వులు చిందిస్తూ కేకలు పెట్టింది. "...ా లల్లిత మిమ్మల్ని సెలక్టు చేసింది. రేపే జాయినవు" ...ని నాకు చెప్పి, ఆవిడా, ఆయనా పాప చూపుల్నీ కేకల్నీ మాటల్లోకి ట్రాన్సలేట్ చేసు...ంటూ, "లల్లితే..ఏంతీ..ఏంతమ్మా" అని ...చ్చట్లు మొదలు పెట్టేశారు. ఇక నేను ఆనంద...ా గెంతు కుంటూ వచ్చేశాను! ఆనందంలో వా...ద్దరిలా వాకూ ముద్దుమాటలు వచ్చేశాయ్!"

నందిని వేపు తిరిగి "నందక్కా...నె...అలా పిలిస్తే ఇంకోలా అనిపిస్తోందని అలా పి...వకూడ దని వార్నింగిచ్చావ్‌గా..మర్చిపోయాలే. అక్కా... అమ్మమ్మ నోము తర్వాత ఇంకో పదిహే...ు రోజు లేగా. ఉండిపో. ఫస్టుకి శాలరీ తీసుకుని ...ాజ్‌లో గ్రాండ్‌గా పార్టీ ఇస్తాను" అన్నాడు హ... హుషా రుగా.

నందిని "ఊ...ఊ" అంటూ కళ్ళు నులు ముకోవటం మొదలుపెట్టింది. హరి కంగారుప డ్డాడు.

"అదేమిటీ పార్టీ ఇస్తానంటే అక్క ఏడుస్తోందే మిటీ?" అంటూ అందరివేపూ ఆశ్చర్యంగా చూశాడు.

"సంగతి ఏమిటంటే..మరేం..మరేం..బావ ఫోను చేసి అక్కతో ఏం అన్నాడంటే.." కళ్ళు తిప్పుకుంటూ పొల్లుపోకుండా సుందరి పూర్తిగా రికార్డు తిప్పింది.

"ఏంటక్కా ఈమాత్రం దానికే ఏడుస్తు న్నావా? ఈరోజుల్లో ఆడవాళ్ళు ఎంత ధైర్యంగా ఉంటున్నారు? మాటకిమాటా చెప్పాలిగానీ వెనక టితరం వాళ్ళలా కన్నీళ్ళు పెట్టుకోవటం ఏమిటే..ఇన్సల్ట్! మా ఫ్రెండు శంకరం వాళ్ళక్క గాయత్రి ఏం చేసిందో తెలుసా?" అన్నాడు హరి నందిని వేపు చూసి.

"ఎవరా గాయత్రి? ఏమా కథ?" సుందరి హరి పక్కన చేరి అడిగింది ఆసక్తిగా.

"చెప్పానుగా శంకరం అక్కయ్య అని. పెళ్ళ

గోగినేని మణి

య్యాక గాయత్రీ వాళ్ళాయనకి ప్రమోషన్ వచ్చి శాలరీ బాగా పెరిగింది. తక్కువ కట్నానికి తొంద రపడి పెళ్ళి చేసుకున్నానే అని అతగాడు ఫీలయి పోయి గాయత్రిని పుట్టింటికి వెళ్ళి డబ్బు తెమ్మని వేధించటం మొదలుపెట్టాడు. చివరకు తీసుకునే రమ్మని రైలెక్కిస్తే గాయత్రి ఒక సలహా ఇచ్చిందట. "నేనడిగితే మావాళ్ళు అంత శ్రద్ధ చూపించరు. మీరు గట్టిగా ఉత్తరం రాయండి" అని చెప్పింది. గాయత్రి వెళ్ళాక అలాగే స్ట్రాంగు డోసుతో ఉత్తరం రాశాడు. గాయత్రి ఆ ఉత్తరాన్ని రుజువుగా చూపించి పోలీస్‌స్టేషన్లో కంప్లైంటు ఇచ్చింది.

మావగారు అదిరిపోయి ఒక చేత్తో కూతురినీ, ఒక చేత్తో డబ్బు సంచీనీ పట్టుకుని వస్తారని ఎదురు చూస్తున్న అతనికి సంకెళ్ళతో పోలీసులు వచ్చేసరికి తల తిరిగింది. గాయత్రి కాళ్ళావేళ్ళాపడి బతిమా లుకుని బుద్ధి వచ్చిందని చెప్పి కేసు లేకుండా చేసు కున్నాడు. ఏడుస్తూ పుట్టింట్లో కూర్చోకుండా గాయత్రి ఎలా బుద్ధి చెప్పిందో చూశావా?" అన్నాడు హరి.

గేటు తలుపు తీసిన చప్పుడికి అటు తిరిగిన సుందరి "అమ్మా..పెద్దమ్మా, చిన్నత్తయ్యా వస్తు న్నారూ.." అంటూ కేక పెట్టింది.


విజయ, భవానీ లోపలికి వచ్చారు. వాళ్ళూ ఆ ఊళ్ళోనే ఉంటారు. ఇద్దరిళ్ళూ ఒకే వీధిలో

ఉన్నాయి.

''ఏమిటీ..వడియాలు పెడదాం, పొద్ద వస్తామని చెప్పినవాళ్ళు ఇపుడా రావటం? ఇ కోడళ్ళు వచ్చారు. అయినా కూడా తీరు కావటం లేదా?'' అంది కామాక్షి.

భవానీ నిట్టూరుస్తూ అంది ''కోడలు కా నికి వచ్చింది కానీ చేతికి ఆసరా ఇంకా కాలేద ఈరోజు ఏం జరిగిందో తెలుసా?'' అం సోఫాలో కూర్చుని నవ్వింది ఒక క్షణం. 'వ వచ్చుగా?' అని మా కోడల్ని అడిగితే, పుస్తకం చూపించింది. పుస్తకం చూసి చేసే వంట వుంటాయోనని రోజుకో అయిటమ్ మా చేస్తూండమని సలహా ఇచ్చి, ఉదయం దో చట్నీతో అరంగేట్రం చేసింది.

మావాడు భార్యామణి చేసిన పచ్చడిని చ మురిసిపోయి 'ఫైవ్ స్టార్ హోటల్స్‌లోలా షేపు గ్రీన్‌గ్రీన్‌గా ఎలావుందో చూశావా' అంటూ ఆప్యాయంగా వేలితో ఇంత తీసు నాలుకపై రాసుకుని, ఆటంబాంబు పేలినట కె..వ్వుమని అరిచి, రెండు బాటిల్స్ నీళ్ళు ఏక బిగిన తాగి శోషొచ్చిన వాడి లా వంటింటికి అడ్డం పడ్డ వాడు ఇప్పటివ రకూ ఇంకా లేవ లేదు!''



''అంత కారమా?'' అంతా కోరస్‌గా అడిగారు.

''ఉండదు మరీ! ఆ పుస్తకంలో, ఏడెనిమిది పచ్చిమిరపకాయలని చెప్పటానికి ఏడు, ఎనిమిది అంకెల మధ్య ఉండాల్సిన కామా ఎగిరిపోయి డెబ్బై ఎనిమిది పచ్చి మిరపకాయలన్నట్లుగా అంకెలు పడ్డాయి. అచ్చుతప్పు అర్థంకాక మా కోడలు అక్షరాలా ఫాలో అయి పోయి లెక్కపెట్టి మరీ డెబ్బై ఎనిమిది పచ్చిమిరపకాయలు వేసి చేసే సింది! రేపు స్వీటు చేస్తానని చెప్పింది. నా భయంకొద్దీ ఎందుకైనా మంచిదని పుస్తకం తీసి చూశా.

పావు కేజీ రవ్వని రెండు కేజీల నెయ్యితో వేయించమని ఉంది. రెండు స్పూన్లకి బదులు కేజీలని అచ్చుతప్పు పడింది! ముందుగా చూశాను కాబట్టి పెద్ద ప్రమాదమే తప్పిందని, రెండు కేజీల నెయ్యి మిగిలిందని సంతోషించి పుస్తకం అంతా తిరగేశా. దాన్నిండా సవాలక్ష అచ్చుతప్పులు. అవన్నీ ఇప్పటి వరకూ సరిదిద్ది వచ్చానన్నమాట!''

భవానీ మాటలకు అంతా పెద్దగా నవ్వారు.

''పుస్తకాలు చూసి చేసే వాళ్ళ సంగతి అలానే ఉంటుందిలే! ఇలాగే ఒకమ్మాయి బియ్యం కడగ మని రాసివుంది కానీ సర్ఫ్‌వాటర్‌తో కడ గాలా..ఎలా కడగాలో రాయలేదే అని సందేహంతో తల పట్టుకుని కూర్చుందని చెబుతారుగా''

## సీను చూస్తే..

ఈ వర్షానికి మంచి
రెయిన్ సాంగ్
వేసుకొంటే పోలా!
అందుకే సన్నీడియోల్
హీరోయిన్ కోసం
వెయిట్ చేస్తున్నట్టున్నాడు
సో మనం కూడా వెయిట్
చెయ్యక తప్పదు
ఆమె వచ్చేవరకూ

-గీతాశ్రీనివాస్

అంటూ కామాక్షి నవ్వింది.

''విజయక్కకి ఫరవా లేదు. తన కోడలికి అన్ని పనులూ వచ్చు. బాగా కలిసిపోయే అమ్మాయి కూడా. కాపురానికి వచ్చిన రోజే అత్తగారితో 'మిమ్మల్ని అత్తగారని అను కోను. మా అమ్మే అను కుంటా'నని అంత అభిమా నంగా చెప్పే కోడలు ఎంతమం దికి దొరుకుతుందీ!''

విజయ కొంచెం ఇబ్బందిగా నవ్వింది. ''మా కోడలు నాతో అలా అన్నప్పుడు నేనూ నా అదృష్టానికి మురిసిపోయాను. కానీ ఇపుడయితే నన్ను అత్తగా అనుకుంటేనే బావుండేదని పిస్తోంది.''

''అదేమిటీ?'' ఆశ్చర్యంతో అంతా ఒక్కసారే అన్నారు.

''మా కోడలుకి అమ్మ దగ్గర బాగా గారాబం. వాళ్ళమ్మ ఏది చెబితే అది చేసే అలవాటు లేదట. ప్రొద్దున్నే లేవమంటే ఎనిమిదిం టికి లేస్తుందట. చదువుకోమంటే సినిమాకి వెళ్తుంది. సినిమాకి వెళ్దాం రమ్మంటే చదువుకోవా లంటుందట! నన్నూ అమ్మగానే అనుకుంటానని చెప్పిందిగా, అందుకని ఇక్కడ కూడా అదే వరస కంటిన్యూ చేస్తోంది! వచ్చే నెలాఖరున వాళ్ళ పెళ్ళి రోజు వస్తుంది. నేను సింపుల్‌గా చేసుకుంటేసరి అనగానే 'అలాక్కాదు. కనీసం వందమందికైనా గ్రాండ్‌గా డిన్నరివ్వాలి' అని తీర్మానం చేసింది. ఇక చేసేదేముందీ, ఒప్పుకుని తీరాల్సిందే!'' అంటూ నందిని వైపు చూసి మళ్ళీ అంది. ''నందూ..వాళ్ళ మారేజిడే ఫంక్షను వరకూ నువ్వా ఉండాల్సిందే నని మా కోడలు చెప్పమంది. అప్పటివరకూ ప్రయాణం తలపెట్టకు''

''ఊ..ఊ'' అంటూ నందిని మళ్ళీ కళ్ళు నులుముకోవటం మొదలుపెట్టింది.

''అరె..అదేమిటే, ఎందుకేడుస్తున్నావ్?'' ఆశ్చర్యంగా అడిగిందావిడ.

''మరేం..మరేం..సంగతి ఏమిటంటే..బావ ఫోను చేసి..'' అంటూ సుందరి యథాప్రకారం రికార్డు తిప్పబోతుంటే, ''మర్రీ లేదూ..జువ్వీ లేదుగానీ నువ్వుండు'' అంటూ కామాక్షి అడ్డం పడి క్లుప్తంగా విషయం చెప్పింది.

చెప్పినవాళ్ళే మళ్ళీ చెప్పాల్సివస్తే కొంచెం అటూ ఇటూగా మారుస్తారేమోగానీ సుందరి మాత్రం జెరాక్స్ కాపీలా అక్షరం మిస్సవకుండా దించేస్తుంది. రాత్రి చూసిన సీరియల్‌నే మర్నాడు ఉదయం మళ్ళీ చూడాల్సి వచ్చినట్టుగా, సుందరి రికార్డుని మళ్ళీ వినాల్సిన పరిస్థితి నుండి తప్పించి నందుకు తల్లి వేపు హరి చాలా కృతజ్ఞతగా చూశాడు.

విజయ తేలిగ్గా నిట్టూర్చింది. ''నేనింకా ఏమిటో అనుకుని కంగారుపడ్డాను. ఈమాత్రం దానికి ఏడవటం ఏమిటీ? ఇప్పుడు అమ్మాయిలు ఎంత తెగింపుగా ఉంటున్నారో! మా ఎదురింట్లో వుండే కావేరి ఏం చేసిందో తెలుసా?

వాళ్ళాయన రోజూ తాగి రావటం, ఇంట్లో ఖర్చులకి సరిగా డబ్బు ఇవ్వకపోవటం చేస్తోంటే, ఇద్దరు పిల్లలతో ఇబ్బందులు పడుతూ కావేరి కొన్నాళ్ళు సహించింది. ఆ తర్వాత ఎదురు తిరిగి పోట్లాడితే, అతను 'నా సంపాదన, నా ఇష్టం' అని రెచ్చిపోవటం మొదలుపెట్టాడు. ఇక ఆ అమ్మాయి ఏం చేసిందంటే..అతను పనిచేసే కంపెనీ ఎమ్.డి.గారింటికి రాఖీరోజున వెళ్ళి, ఆయనకి రాఖీ కట్టి తన కష్టం ఏకరువు పెట్టింది. ఆయన కరిగిపోయి, శాలరీ అతనికివ్వకుండా ఇంటికి పంపించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి అలాగే చేశా రట. ఏమైనా అంటే డిస్మిస్ చేస్తానని బెదిరించేస

రికి పాపం ఆ మానవుడు బుద్ధిమంతుడైపోయాడు. పదీ పరకా కావాల్సి వచ్చినా కాపేని ప్రాధేయపడాల్సిందే ఇక! ఏం చేస్తాడు మరీ, లేకపోతే ఉద్యోగం పోయి రోడ్డున పడాల్సి వస్తుందిగా!''

''మా ఊళ్ళోనూ ఇలాగే జరిగింది'' అంటూ భవానీ ఒక ఉదంతం చెప్పింది.

''ఈ కాలం ఆడపిల్లలు అణిగిమణిగి ఉండటం లేదు. మా ఊళ్ళో రామనాథంగారి కోడలు రుక్మిణి ఏం చేసిందో తెలుసా? రుక్మిణి కన్నవారిది పక్కవూరే. అందుకని నెలకి రెండుసార్లయినా వెళ్ళి ఒకటి రెండురోజులుండి వచ్చేది. ఆ అమ్మాయిని బస్సెక్కించి వచ్చాక అతను ఎవరో అమ్మాయిని ఇంటికి తీసుకువచ్చేవాడట. సుగుణమ్మగారని ఒక గొప్పావిడ ఉంది ఆ వీధిలోనే. ఇతని భాగోతం ఆవిడ కంటపడిందొకరోజు. రుక్మిణికి చెప్పకండని అతను బతిమాలుకున్నాడట.

ఊరందరికీ చెప్పాల్సిన విషయం ఏదైనా ఉంటే, ఆవిడ ఒక్కదానికి చెబితే చాలు! ఎవరికీ చెప్పకూడదం'టూ చెబితే స్పీడు పోస్టులో వార్త చేరిపోతుందిక. అలాగే జరిగి రుక్మిణికి తెలిసింది. ఒకసారి వెళ్ళినట్లే వెళ్ళి, అయిదు నిముషాల్లోనే బస్సు దిగి, కాస్సేపు ఎవరో బంధువులింట్లో కాలక్షేపం చేసి చీకటి పడ్డాక ఇంటికి వచ్చింది. ఇద్దరినీ పట్టుకుంది. ఆ అమ్మాయిని పంపించేశాక, అతని పెట్టేబేడా కూడా వీధిలోకి గిరవాటేసి తలుపు వేసుకుంది! ఏ ఉద్యోగమో చేసుకుని బ్రతుకుతాననే ధీమా ఉంది మరి! అదే మునుపటి రోజుల్లో అయితే 'నన్ను అన్యాయం చేయకండీ' అని అతని కాళ్ళావేళ్ళా పడి ఏడిచేవాళ్ళు. నందూ... వింటున్నావా? ధైర్యంగా నీ ఇష్టమేమిటో చెప్పాలి. నీ అతనికి కోపం వచ్చిందని భయపడి కన్నీళ్ళు పెట్టుకోవటం ఏమిటసలు?''

''అవును నందూ..మెత్తగా ఉంటే, ఎవరికైనా మొత్తబుద్ధేయటం సహజం. నువ్వు ఫోను చేసి 'మేము వచ్చే నెలాఖరు వరకూ ఇక్కడే ఉంటాను' అని అతనికి చెప్పెయ్యి'' అంది విజయ.

సుందరికీ మళ్ళీ ఆవేశం వచ్చేసింది. లేచి నిలబడి ''అవునక్కా.. బావకి ఫోను చేసి అలానే చెప్పు. మగవాళ్ళ అధికారం ఇంకానా..ఇకపై చెల్లదు అన్నట్లుగా సమరశంఖం పూరించు. పుట్టింట్లో నీ ఇష్టమొచ్చినన్ని రోజులుండటమనేది నీ ప్రాథమిక హక్కు అని బావకి తెలిసి వచ్చేట్లుగా మాట్లాడు?'' పిడికిలి బిగించి అంది.

''అవునక్కా.. బావ అలా అధికారం చూపిస్తున్నప్పుడు నువ్వు మాట్లాడకుండా ఊరుకుంటే, ఇంకా అలుసయిపోతావ్! వాయిస్ పెంచాలి, తప్పదు. ఫోను చేసి నాకిష్టమైనప్పుడే వస్తానని బావకి చెప్పావనుకో నీకూ వ్యక్తిత్వమనేది ఉందని బావకి అర్థమవుతుంది'' ప్రోత్సాహం కలిగిస్తూ హరి అన్నాడు.

''నందూ, నువ్వు మరీ ఆయన మాటలకి తలూపే గంగిరెద్దులా తయారయ్యావ్! మాటకి మాటా చెప్పలేకపోతే ఈరోజుల్లో నెగ్గుకు రాలేమని నీకర్థం కావటం లేదు. ఎప్పుడైనా మనదే పైచేయిగా ఉండాలంటే నోరు ఉండాలి. అందరూ చెబుతున్నది అర్థం అయిందిగా! ఫోను చేసి అల్లుడికి నీ ఇష్టమేమిటో ఖచ్చితంగా చెప్పు. నీమీద పెత్తనం చేయటం కుదిరే పని కాదని అర్థమయేట్లుగా మాట్లాడు.''కామాక్షి మాటలకు నందినిలో కదలిక వచ్చినట్లుగా చటుక్కున లేచింది. అందరి వేపూ ఒకసారి చూసి బెడ్‌రూములోకి చకచకా వెళ్ళింది. కూతురులో పౌరుషాన్ని కలిగించగలిగినందుకు కామాక్షి పెదవులపైకి విజయదరహాసం వచ్చింది. ''అందరి మాటలూ వినేటప్పటికి కనువిప్పు కలిగింది. లేకపోతే తిరిగి గట్టిగా సమాధానం చెప్పకుండా ఏడుస్తూ కూర్చోవటం ఏమిటీ!''

## మనసులో ఏముందో..

**అందం వచ్చి వాలింది**
**అతని వెనకాలే!**
**అతని మనసులో ఏముందంటే**
**మనం వెతకాలే!!**

-గీతా శ్రీనివాస్



అంది.

''మనం అందరం కలిసి అక్కకి ఇంత ధైర్యాన్ని ఇంజెక్టు చేసిన విషయం పాపం బావకి తెలియదుగా, లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేసరికి ఇంత మార్పు ఏమిటని అక్క మాటలకి బెంబేలెత్తిపోతాడు కాబోలు'' అంటూ హరి నవ్వాడు.

నాలుగు నిముషాలకే హాల్లోకి వచ్చిన నందినిని చూసి కామాక్షి ''అల్లుడు ఏమన్నాడే? బిత్తరపోయాడా?'' అనడిగింది.

''ఫోను చేసాను కానీ ఇంట్లో లేరు'' అని హరి వేపు తిరిగి నిదానంగా ''బావకి నువ్వు తర్వాత ఫోను చేసి నేను బయలుదేరానని చెప్పరా'' అంది.

అప్పుడు కూతురి చేతిలోని సూట్‌కేసును గమనించిన కామాక్షి ఖంగుతింది.

''ఎక్కడికే బయలుదేరావ్?'' ఆదుర్దాగా అడిగింది.''స్టేషనుకి. మా ఊరు వెళ్తాను''

నందిని మాటలకు ఆవిడకు మతిపోయింది.

''నలుగురూ చెప్పిన మాటలు విన్నాకయినా నీకు కొంచెం జ్ఞానం వస్తుందనుకున్నా. అంతా విని నువ్వు చేసే పని ఇదా? అసలు అందరి మాటలూ నీ చెవిని కొంచెమైనా పడ్డాయా?'' కామాక్షి కోపంగా అడిగింది.

''విన్నాను కనుకే నాకు జ్ఞానోదయం అయింది! ఆయన ఎంత మంచివారో, నేనెంత అదృష్టవంతురాలినో అర్థం అయింది. ఆయన నేను తన దగ్గరుండాలనీ, నేను కావాలనీ కోరుకుంటున్నారే తప్ప మరేవిధంగానూ కష్టపెట్టడం లేదు. అటువంటి అధికారానికి తలవంచటంలో నాకేం చిన్నతనం లేదు. ఆనందమే ఉంది!'' అని స్థిరంగా చెప్పి 'ఇదేమిటీ, లెక్క ఇలా తప్పిందీ' అన్న ఆశ్చర్యం నుండి వాళ్ళంతా తేరుకోకముందే, నందిని సూట్‌కేసుతో సహా చకచకా బయటకు నడిచి దారినిబోతున్న ఆటోని ఆపి ఎక్కి కూర్చుంది.

*